''ఓయి పురుషుడా! నాగరికమయిన జీవితానికి దూరంగా మునివాటికలో పుట్టి పెరిగినదానను. మనోభవునిలా మహనీయమైన రూపవంతుడవు. నా సౌందర్యం నిన్నలరించిందా? ఎంత అదృష్టవంతురాలను?''

ప్రియురాలు బాహువులు చాచి కౌగలించుకున్నా ఇంకా మిగిలిపోయే విశాలమయిన వక్షస్సు కలవాడవు నీవు. నీవల్ల క్షేత్రాన్ని పండించుకున్న ఆడది అదృష్టవంతురాలు!''

''ఆ అదృష్టవంతురాలవు నీవే!'' అంటూ బాహువులు చాచి పిలిచినాడు సాతుడు. ఆమె అతని బాహువులలో ఒదిగిపోయి శేషరాత్రి కరిగించుకుంది.

''ఓయి! నా తండ్రి కులపతి వేదవిహిత జీవిత అనుగమనశీలుడు! నీవు ఆర్యుడవేనా?''

''కాదు. నాగజాతీయుడను''

'అయితే మనకు సామాజిక వివాహం అసాధ్యమనుకుంటాను''

''సామాజికులను ఎదిరించి మనుగడ సాగిద్దాం''

''అది అసాధ్యమోయి! నేను ఈ అడవిలో ఒంటరి తావున నా ఆశ్రమం నిర్మించుకుంటాను. రాచకార్యాలతో రాత్రింబవళ్ళు తీరిక లేనివాడవు.

ఎప్పుడయినా దీనురాలు జ్ఞాపకం వస్తే ఈ జీవిత కథ అసాంతమయేలోగా ఒక్కసారి వచ్చి చూచివెళ్ళు!

నీ నామాన్ని స్మరిస్తూ, నీరూపాన్ని భరిస్తూ నీకోసం ఎదురుచూస్తుంటాను'' అన్నదామె దీనవదనంతో!

''నాకోసం ఇంత కఠిన నియమాన్ని విధించుకున్నావా?''

''యమ నియమాలు మునికాంతలకు క్రొత్తకాదు. నీ వంటి ఆదర్శపురుషుని కోసం జీవితమంతా ఎదురు చూడటమనేది కఠినమయిన అనుభవమేకాదు. అదో దివ్యమయిన అనుభూతి కూడా కాగలదు'' అన్నదామె!

సాతుడు వీడ్కోలు చెప్పి వెళ్ళిపోయాడు.

ఆరు రుతువుల షట్చక్రం తొమ్మిదిసార్లు తిరిగిపోయింది. సాతుడు మరింక వివాహ ప్రసక్తి మరచిపోయినాడు. దీపకర్ణి విధించే రాచకార్యాలలో వ్యగ్రుడయినాడు. ఒకనాడు చారులు తెచ్చిన వార్తలు విని దీపకర్ణి మహారాజు, సాతుడు చిత్తరువుల్లా అయిపోయినారు!

''ప్రభూ! కృష్ణాతీరాన ఇంద్రకీలగిరులను పరివేష్టించి ఉన్న అరణ్యంలో అద్భుతబాలకుడొకడున్నాడు. ఒక సామాన్య మునిబాలకుడు! వాడి చర్యలు విపరీతమని చెప్పుకుంటున్నారు. ఎనిమిది సంవత్సరాలు నిండనివాడు!

సింహశార్దూల మత్తమదేభాలన్నీ అతని మాటను శాసనంగా భావించి తలలు వంచుతున్నాయట! ప్రకృతిని శాసించగలడట! కృష్ణాతీరాన అతడొక చారిత్రక పురుషుడవుతాడని ప్రజలంతా గుంపులు కట్టి చెప్పుకుంటున్నారు'' అంటూ విన్నవించాడు చారుడు!

''ఓయి! మృగయావినోదం మరచిపోయి బహుకాలమయింది కదా! రాజులకు రాచకార్యాలు, వ్యగ్రత జీవితకాలమంతా కొనసాగుతూనే ఉంటాయి కదా! బయలుదేరు'' అన్నాడు దీపకర్ణి. సాతుడు వెంటరాగా మృగయా వినోదం ప్రారంభించాడు. ఇంద్రకుల గిరుల ప్రాంతాలకువచ్చాడు. బాలకుడు అక్కడున్నాడు, ఇక్కడున్నాడు అన్న వార్తలే వినవచ్చాయి. కాని అతని ఉనికి మాత్రం తెలియరాలేదు.

ఒకనాటి అపరాహ్ణవేళ జంతువులను వేటాడే నెపంతో మంచెకట్టించి మాటుకాశారు! కులపకాలానికి భూనభోంతరాళాలు దద్దరిల్లిపోయేలా వారికి సింహగర్జన వినిపించింది.

''అదుగో మృగరాజు!'' అంటూ బాణాన్ని సంధించి విల్లున ఆకర్ణాంతంగా ఆకర్షించి వదిలిపెట్టాడు సాతుడు.

ధనువు నుండి వినిర్ముక్తమయిన బాణం మేఘాల నించి జారిపడుతున్న పిడుగులా దూసుకుపోయింది. అది మృగరాజు గుండెల్లో గ్రుచ్చుకుని తక్షణం అది ఆకాశమెత్తున ఎగిరి నేలకు కూలిపోవలసిందే! కాని అలా జరగలేదు. ఆ పిడుగును పిడికిట పట్టాడు ఓ బాలుడు.

ఓహో! ఏమి తేజస్సు! ఏమి ఓజస్సు! ఏమితీవి??

పిడుగులా దూసుకు పోతున్న బాణాన్ని పిడికిట పట్టి నేలకు విసిరికొట్టాడు. మెరుపులా బాణం వచ్చిన వైపుకు దూసుకువచ్చాడు.

''ఓరీ! రాజా! మంచె దిగిరా!'' అని సింహంలా గర్జించాడు. దీపకర్ణి సాతులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. వారు మంచెదిగి వస్తూ ఉండగానే సింహశాబకం వచ్చి అతని ప్రక్కన శిలాంధవంలా నిలబడింది.

''నా వాహనాన్ని మీరెందుకు బాణంతో కొట్టారు?''

''ఓహో! సింహవాహనుడవు నీవేనా బాలకా?''

''అవును నేనే ఈ దేశపురాజువాసువ్వా! రాజనీతి తెలియదా నీకు? పెంపుడుజంతువులను, వాహనములను వధించరాదు'' ఆ మాటలకు దీపకర్ణి మహారాజుకు ముచ్చటవేసింది.

రవంతయినా కోపం రాలేదు. దీపశిఖలా ఉన్నాడు బాలుడు. సమస్త రాజలక్షణాలతో రాజిల్లుతున్నాడు.

''ఈ సింహం నీకు వాహనమా? విచిత్రంగా ఉందే! సింహాలు వాహనాలు కావటం ఎక్కడా వినలేదే!'' అన్నాడు.

''ఓయి వెర్రి రాజా! సింహాలు వాహనాలు కావటం నీకు తెలియదా? ఇంత అమాయకుడవు. రాజ్యాన్ని ఎలా పాలిస్తున్నావయ్యా! ఈ కృష్ణా తీరవాసులకే కాదు, సమస్తలోకాలకు అమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ ఇంద్రకీలగిరులపై వెంచేసిన ఆ కనకదుర్గమ్మకు వాహనం ఏమిటి?'' అని ప్రశ్నించాడు బాలుడు. రాజు నిరుత్తరుడయ్యాడు!

''ఓయి సింహదమనా! నీకు ఈ మాటలన్నీ ఎవరు చెప్పారు''

''నన్ను కన్న పుణ్యశీల నాతల్లి! ఆమె చెప్పింది''

''ఒకసారి ఆమెను నాకు చూపిస్తావా?'' అన్నాడు సాతుడు.

''ఓ! నా వెంటరండి చూపిస్తాను. ఒక్కసారి మీరామెను చూస్తే మీ పాపాలన్నీ పోతాయి'' సింహం మీద ఎక్కి బయల్దేరాడు. ఈ దుర్గమారణ్యంలో ఒంటరిగా ఉన్న ఆ తల్లి ఎవ్వరా అని అమిత ఆశ్చర్యపడిపోతున్నాడు దీపకర్ణి మహారాజు!

ముందు సింహదమనుడు రాగా వెనుక ఇద్దరు వీర పురుషులు నడిచిరావటం గమనించింది తల్లి! ఇంటి మీదికి ఏమి జగడం తెస్తున్నాడో అని కలవరపడిపోయింది ఆ పిచ్చి తల్లి!

సాతుడు ఆమెను చూసి నిర్ఘాంతపడిపోయాడు. ఆమె వచ్చి అతని పాదాలకు అల్లుకుపోయింది.



''ఇంతకాలానికి ఈ దీనురాలు జ్ఞాపకం వచ్చిందా?''

''అమ్మా! ఎందుకేడుస్తావు? ఒక సాధారణ రాజు దీపకర్ణి! అతని అనుచరుని పాదాలు పట్టుకోవలసిన అగత్యం నీకేమిటి? నీవు వీరమాతవు తల్లీ! నేను పెద్ద వాడినయ్యి ఇటువంటి విత్తడి రాజులను తుత్తునియలు చేస్తాను. అఖండ ఆంధ్ర మహా సామ్రాజ్యాన్ని ఏక ఛత్రం క్రిందికి తీసుకువస్తాను. నన్ను కన్నందుకు ఈ వీరమాతను జాగురే, భళారే అని ప్రజలు వేనోళ్ళ పొగిడేలా చేస్తాను.

శాశ్వత కాలాలకు, సమస్తలోకాలకు, చరిత్ర తీరాలకు నీ పేరు చిరస్మరణీయం చేస్తాను.

నీ వంటి వీరమాతలు ఒక సాధారణ రాజు అనుచరుని పాదాలు అంటరాదు. లే! లే!'' అన్నాడు బాలుడు!

అప్పుడే అతనితో నాలుగున్నర శతాబ్దాలు అవిచ్ఛిన్నంగా అఖండ ఆంధ్ర మహా సామ్రాజ్యాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఏలుకోగల వంశానికి మూలాంకురాన్ని దర్శించాడు దీపకర్ణి!

శాతవాహనులకు మూలపురుషుడు కానున్న మహావీరుడు శాతకర్ణి! ఒక మహావట వృక్షం ఆవగింజంత ఎత్తులో దాగి ఉంది.

ఈ బాలకుడే ఆ వంశాంకురం!

''తప్పునాయనా! ఈ సాతుడే నీ తండ్రి! క్షమాపణలు కోరుకో!'' అంటూ పరిచయం చేసింది తల్లి! ఆనాటి మునికన్య!!

''సాతుడా! ఈ బాలకుడు నీ బిడ్డడా! ఈతని జన్మచరిత్రలో మన పేరులు కూడా శాశ్వతంకానున్నాయి.

ఇది విధి నిర్ణయం కాబోలు!

ఓ తల్లీ! ఈ బిడ్డ నీ బిడ్డ కాదమ్మా! దుర్గాదేవి ముద్దుబిడ్డ! అఖండ ఆంధ్ర మహా సామ్రాజ్యానికి మూలపురుషుడు!

వీరులు సమస్తకాల సంపదలు! అలాగే ఇలాంటి వీరులు కూడా సమస్త జాతికి చరిత్రాత్మకమయిన మహా సంపదలు!

సర్వరాజలక్షణాలు రాజిల్లుతున్న ఈ బాలకుడు ఉండవలసిన చోటు ఇదికాదు. రావనగరు ఇతని ఆవాసం కావాలి! ఇతడు ఆడుకోవలసింది సింహాలతో కాదు. అరివీర భుజంగాల పడగలతో! ఇతడు విశ్రమించవలసింది ఈ కాంతారనిర్జనభూములమీదకాదు, ప్రతిష్ఠాత్మకమయిన చారిత్రకకీర్తిచంద్రికల మీద! ప్రలోభాన్ని విడిచి, తల్లిగా త్యాగం చెయ్యి! ఇతనిని నా వెంట పంపు! అరివీరచండప్రచండ మూర్తిగా తీర్చి దిద్దుతాను. ఈ వీరవిక్రమకిశోరాన్ని భావిభారత జాతి చరిత్రకు అనన్య సామాన్యమయిన నిధిగా సమర్పిస్తాను. అంటూ అర్థించాడు దీపకర్ణి!!

ఆ తల్లి నేత్రాలు ఆనందంతో మెరిసాయి.

*

# ఇన్నయ్యగారు చాలా శ్రమించారు..?



5.1.1990 తేదీ వెలువడిన ఉదయం వార పత్రికలో 'ఇన్నయ్య' అనే వ్యక్తి ''గోపీచంద్ గారి' పోస్టు చేయని ఉత్తరాలలో ఎంఎన్.రాయ్‌గారి నుంచి మక్కికి మక్కీ వ్రాసుకున్నాడు'' అని ఉంది. దాని క్రింద ఉన్న కామెంట్, పుస్తకం చదవడం వచ్చిన వారు చేసిందానిలా మాత్రం లేదు. హేతువాదం నుండి కమ్యూనిజం వైపు ఆ తర్వాత రాయ్ హ్యూమనిజం వైపూ (ఆయనా కమ్యూనిజం నుంచి ఇలా విడివడినవాడే) ఆ తర్వాత అరవిందులవారికి ప్రభావితుడైన మాట నిజం. (అక్కడ నుండి సాయిబాబా దాకా తీసుకెళ్ళారు ఇన్నయ్య). గోపీచంద్‌గారి జీవన సరళి మనకు చెప్పిన చెపుతున్న నిజం అది. దీన్ని ఇలాంటి పరిణామం చెందినవాడు అని 'వ్యంగ్యంగా' అనడం ఎంతవరకూ సబబో ఆలోచించండి. మనిషి Stagnetc అయితే తప్ప మార్పు అనివార్యం అని తెలియని దెవరికి? పెద్దల చిన్నతనం తప్ప.


"LIFE IS THE IMMEDIATE FOUNDATION OF LIFE" అని శ్రీ ఎం ఎన్ రాయ్‌గారు వ్రాస్తే 'మనస్సుకు పునాది ప్రాణం' అని వ్రాసారు గోపీచంద్ గారు.

''జీవితానికి ఆవశ్యకమైన పునాది జీవితమే' ఎందుకు కాకూడదు?

మనస్సూ ప్రాణమూ ఒక్కటి కాదు కదా! life is not soul. మానసిక విశ్లేషణను ప్రజెంట్ చేసేప్పుడు, ఒక్కోసారి ఆ రచయిత ప్రభావితుడైనవారి ధోరణి (ముద్ర) రచనపై పడవచ్చు. అది కాపీ ఎలా అవుతుంది? ఇన్నయ్య ''పోస్టు చెయ్యని ఉత్తరాలు''లో నుంచి తీసిన క్రింది పేరాలోనే గోపీచంద్ ఇలా అన్నారు. ''అనాది నుంచి మానవుడు సంపాదించిన జ్ఞానం మనముందుంది. మానవుడు ఊహించిన ఊహలూ ఉన్నాయి. అజ్ఞాన ప్రభావం ఎప్పటికప్పుడు మనమీద పడి మనసు మారుస్తూ ఉంటుంది'' అని, అదీ కాక గోపీచంద్ గారు వ్రాసిందంతా వ్రాయక మధ్యమధ్య ఇది కాపీ అనిపించేందుకు ఇన్నయ్య చాలా చతురతతో వాక్యాలనువదిలేసాడు. మనస్సు తనంతట తాను తయారు చేసిన వస్తువుకాదు, అటు మనం 'తెల్సుకొనే వస్తువూ కాదు'' అన్న తర్వాత 'తెలుసుకునే వారికీ తెలుసుకునే వస్తువుకీ ఉన్న సంబంధం యొక్క ఫలితం జ్ఞానం కాబట్టి రెంటికీ సంబంధించిందే'' అని ఉండాలి. ఆతర్వాత. ''కానీ జ్ఞానం తనతో మొదలవుతుంది. ఆతర్వాత మనస్సు వల్ల పుట్టే మనస్సుని మార్చగలుగుతుంది. అన్న తర్వాత ''మానసిక శక్తిని వృద్ధిచేస్తుంది. జ్ఞానం ఎంత ఎక్కువైతే మానసిక శక్తి అంత వృద్ధి చెందుతుంది. కాబట్టే మనస్సు పదార్థానికి సంబంధించిన విషయం కాదు'' అని ఉండాలి. ఆ తర్వాత 'పదంలోంచి పుట్టే' అని మొదలవుతుంది. మరి గోపీ చంద్‌గారు వ్రాసింది యథాతథంగా వ్రాస్తే 'రాయ్'గారు వ్రాసిందాంట్లోని అర్థం కలిసేట్టుగా లేదని 'కాపీ అనిపించే పద్ధతిలో కూర్చి వేసేందుకు చాలా చాలా శ్రమించారనుకుంటాను—

ఎన్.చిరంజీవి

○



'ప్రభూ... మన గోశాలలో ఓ ఆవు చచ్చిపోయింది' చెప్పాడు ఓ సైనికుడు

'ఫరవాలేదు. నన్ను వర్ణిస్తూ కవిత్వం చెప్పిన పండితునకది బహూకరిస్తా' అన్నాడు మహారాజు.

పద్మశ్రీ మాణిక్యారం,